


# పెన్ పవర్




తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 312 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 18 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :312 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 18 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## దేవుళ్లను అనుసంధానం చేసి జలహారతిద్దాం...

### మల్లన్న నీళ్లను వెంకన్న వరకు తీసుకెళ్దాం

- హంద్రీ నీవా నీళ్లు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద రెండు మోటార్లు ఆన్ చేసిన వైనం
- రైతన్నలకు మంచి చేసే కార్యక్రమం ఎప్పుడూ ప్రత్యేకమేనని వెల్లడి

- వచ్చే ఏడాది కల్లా చిత్తూరుకు నీళ్లు
- రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీళ్లివ్వడమే లక్ష్యం
- రెండు తెలుగు రాష్ట్రాలూ బాగుండాలె
- నదుల అనుసంధానానికి సహకరించుమని తెలంగాణను కోరా
- నంద్యాలో ఏపీ సీఎం చంద్రబాబు





నంద్యాల

పెన్ పవర్ : శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లు.. తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లవచ్చని, దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇద్దామని,ఈ రకమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నిన్న ఢిల్లీలో రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చించినట్టు చెప్పారు. ఇవాళ నంద్యాలలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఇబ్బందులు, రాజకీయాలు ఉంటాయని, వాటిని అధిగమించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. తనను తిట్టినా, శాపనార్థాలు పెట్టిన వెనుకడుగు వేయబోనని చెప్పారు. క్లైమోర్ మైన్లే నన్నేమీ చేయలేకపోయాయని, ఈ విమర్శలు నన్నేం చేయగలవని అన్నారు. తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇచ్చి పుచ్చుకునే ధోరణితో వ్యవహరిద్దామని చెప్పారు. గోదావరి బోర్డు హైదరాబాద్ లో, కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నట్టు తెలిపారు . శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులు చేస్తామని చంద్రబాబు అన్నారు. అవసరమైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పానని, నదుల అనుసంధానానికి సహకరించమని కోరానని చంద్రబాబు అన్నారు. రాయలసీమకు ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని, కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునేలా నీటి సౌకర్యం కల్పించాలనేదే తన లక్ష్యమని అన్నారు. వేదావతిని పూర్తి చేసి ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకు నీళ్లిస్తామన్నారు. ఘోరకల్లు మరమ్మతు పనులు కూడా 96 కోట్లతో ప్రారంభిస్తామన్నారు.

గత ప్రభుత్వం అలగనూరు బండ్ కు ఏమీ చేయలేదన్నారు. అడవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీళు తీసుకెళ్తామని చెప్పారు. ఈ ఏడాది ఏ విధంగా కుప్పంకు నీళ్లు వెళ్తున్నాయో.. వచ్చే ఏడాది చిత్తూరుకు నీళ్లు అందిస్తామని చెప్పుకొచ్చారు.

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం

- కానూరులో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల సమావేశం
- ధాన్యం సేకరణ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందని వెల్లడి
- కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందని వివరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం, కేంద్రానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ (విరిగిన) బియ్యంతో సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సిద్ధం కావాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈరోజు విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించడం ద్వారా పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 50 లక్షల

వివరాలు 2లో..

## అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!

- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో షర్మిల విమర్శలు
- బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ అని వ్యాఖ్యలు
- అర్థంపర్థంలేని ప్రాజెక్టులు కడతామంటే చూస్తూ ఊరుకోబోమని వెల్లడి




పెన్ పవర్ డెస్క్:బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంద ూరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడి యాలో స్పందించారు. ఆ ప్రతిపాదన

వివరాలు 2లో..

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ



- షికోపూర్ భూముల వ్యవహారంలో ఛార్జిషీట్ దాఖలు
- ఈ కేసులో పలుమార్లు విచారణకు పిలిచిన ఈడీ
- మనీలాండరింగ్ ఆరోపణల కేసులో ఛార్జిషీట్

పెన్ పవర్ డెస్క్:షికోపూర్ భూముల వ్యవహారానికి సంబం ధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన

వివరాలు 2లో..

## యోగి ఆదిత్యనాథ్ హయాంలో 15 వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది నేరస్థుల హతం



- సుమారు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడి
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి
- మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలనలో రాష్ట్రంలో 15 వేల ఎన్‌కౌంటర్ కేసులు నమోద య్యాయని ఉత్తరప్రదేశ్ పోలీసు అధికారులు తెలిపారు. యోగి ఆదిత్యనాథ్ 2017లో ముఖ్యమంత్రిగా

వివరాలు 2లో..

## బోయ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి లోకేశ్ హామీ

- ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబం
- ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురి హత్య
- కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేశ్



పెన్ పవర్ డెస్క్:రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబా లను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివా రానికి పిలుపించుకుని

వివరాలు 2లో..

## తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ

- తిరుమలలో భారీ గ్యాస్ స్టోరేజి కేంద్రం
- ఐఓసీఎల్-టీటీడీ సంయుక్త నిర్మాణం
- 8.13 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు



పెన్ పవర్ డెస్క్:సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠం గా పేరుగాంచిన తిరుమలలో ఐఓసీఎల్ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్)

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత
- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యా ఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందిం చలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలే స్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి

వివరాలు 2లో..

## బనకచర్ల బాగోతం... రేడియో బయటపెట్టింది

- సీఎం అడ్డంగా దొరికిండు
- రేవంత్ ఓ గజినీ.. ఆయన చుట్టూ గార్బేజ్ బ్యాచ్
- చిట్ చాట్ లో మాజీ మంత్రి హరీశ్ రావు



పెన్ పవర్ డెస్క్: బనక చర్ల బాగో తాన్ని ప్రసార భారతి బయట పెట్టిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. బనకచర్ల చీకటి ఒప్పందాన్ని నిన్న ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిస్తే, ఆల్ ఇండియా రేడియో బట్టబయలు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి భారీ షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు



- అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ముందస్తు బెయిల్ ఇచ్చిన ఏపీ హైకోర్టు
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం
- ప్రభుత్వ వాదనలు వినకుండా బెయిల్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. హైకోర్టు మంజూరు చేసిన ముందస్తు బెయిల్ ను ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్... బండి సంజయ్‌కి సిట్ నుంచి పిలుపు




పెన్ పవర్ డెస్క్:ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి పిలుపు వచ్చింది. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం అందించింది. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించింది.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది.

- ఈ నెల 24న వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన అధికారులు
- లేక్ వ్యూ అతిథి గృహంలో స్టేట్‌మెంట్ ఇవ్వాలని పేర్కొన్న సిట్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో నేతల వాంగ్మూలం తీసుకుంటున్న సిట్

## ఎడిటర్ వ్యూ

### మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్..

# వేటు వేయడమే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.

**నమ్మకమైన వారిని కూడా...**

టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

**సీనియర్ నేతలను సస్పెండ్ చేసి...**

ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది.

**అధికార పార్టీ నేతలతో కలసి...**

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్లో కలసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్పేర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది.

# బోయ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి లోకేశ్ హామీ

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2011లో ప్రత్యర్థులు దారికాచి ద్విచక్రవాహనంపై వెళుతున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేశ్**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నెలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం

- మొదటి పేజీ తరువాయి

మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు హర్యానా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 10 శాతం బ్రోకెన్ రైస్‌ను సేకరించేందుకు లక్ష్యాలు ఇచ్చారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రం నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ రైస్ తో కేంద్రానికి సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు వారి సంసిద్ధతను స్పష్టమైన ప్రతిపాదనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి బియ్యం అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైస్ మిల్లర్లకు పిలుపునిచ్చారు. సంబంధిత రైస్ మిల్లర్లు కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, సరఫరా చేయాల్సిన %జవీ=% బియ్యంలో బ్రోకెన్ శాతం 10 శాతం మించకుండా చూసుకోవాలన్నారు. నిబంధనల మేరకు రైస్ మిల్లులు అవసరమైన టెస్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, ఇచ్చిన గడువులోగా సరఫరా చేయాలని ఆయన సూచించారు.

నాణ్యమైన బియ్యాన్ని కేంద్రానికి సమయానికి అందించడం వల్ల రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెట్టేలా అందరూ

కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని పౌర సరఫరాల శాఖ సూచించింది.

ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండీ మానవీర్ జిలానీ ఐఏఎస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!

- మొదటి పేజీ తరువాయి

పనికి రాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు.

"బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. వైఎస్సార్ కొడుకై ఉండి 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగన్ గారిదే. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలను తాకట్టు పెట్టి... ఇప్పుడు ఎత్తు పెంచాలని మాట్లాడుతున్న మాటలు బీద ఏడుపులు తప్ప మరోటి కాదు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చివరి రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకోవడం రాష్ట్ర హక్కు... ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ పెండింగ్ ప్రాజెక్టులకు పక్కన పెట్టి, మీ స్వార్థ ప్రయోజనాల కోసం అర్థం పర్థం

లేని ప్రాజెక్టులు కడతాం అంటే చూస్తూ ఊరుకొనేది లేదు. వెంటనే బనకచర్ల ప్రయత్నాలు ఆపండి. ముందు పోలవరం సంగతి తేల్చండి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగేలా చూడండి. పెండింగ్ లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయండి" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# తిరుమలలో ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమిపూజ

- మొదటి పేజీ తరువాయి

గ్యాస్ స్టోరేజి కేంద్రానికి భూమి పూజ జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

"టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించాం. గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోంది. ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ-ఐఓసీఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్ నిర్మాణాన్ని టీటీడీ-ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించాయి. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగిస్తాం. ఐఓసీఎల్ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నారు. కాగా, నూతనంగా నిర్మితమవుతున్న ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌంటెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈ శ్రీ సుబ్రహ్మణ్యం, డీఈ శ్రీ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు" అని బీఆర్ నాయుడు వివరించారు.

## విడాకుల వార్తలపై ఒబామా ఏమన్నారంటే...!

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మరియు ఆయన భార్య మిషెల్ ఒబామా తమ విడాకుల గురించి వస్తున్న పుకార్లను హాస్యాస్పదంగా తిప్పికొట్టారు. ఇటీవల జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో మిషెల్, తన భర్తతో సరదాగా మాట్లాడుతూ, "నేను అతన్ని తిరిగి స్వీకరించాను" అని చెప్పగా, బరాక్ నవ్వుతూ, "ఆమె నన్ను వదిలేస్తుందని అనుకున్నాను, కానీ ఆమె నన్ను తిరిగి ఇంటికి తీసుకొచ్చింది" అని సమాధానమిచ్చారు. ఈ సంభాషణ వారి మధ్య ఉన్న బలమైన బంధాన్ని, వారి సరదా వైఖరిని ప్రతిబింబిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా వీరి వివాహ జీవితం గురించి అనేక పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. అయినప్పటికీ ఈ జంట తమ సంబంధం గట్టిగా, స్థిరంగా ఉందని ఈ సందర్భంలో స్పష్టం చేసింది. బరాక్ ఒబామా, మిషెల్ 1992లో వివాహం చేసుకున్నారు మరియు వారికి మాలియా, సాషా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి వివాహ జీవితంపై ఎప్పుడూ ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. బరాక్ ఒబామా 2009 నుండి 2017 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో. మిషెల్ ఒబామా, ఒక ప్రముఖ రచయిత్రి మ

రియు సామాజిక కార్యకర్తగా, తన స్వీయచరిత్ర 'బికమింగ్' ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ పుస్తకంలో ఆమె తన వ్యక్తిగత జీవితం, వివాహం, మరియు బరాక్‌తో తన సంబంధం గురించి హార్ట్ టచింగ్ గా రాసుకొచ్చారు. వీరిద్దరూ ఎల్లప్పుడూ ఒకరికొకరు మద్దతుగా నిలిచారు. విడాకుల పుకార్లను వారు తేలిగ్గా తీసుకుని, వాటిని హాస్యంతో తిప్పికొట్టడం ద్వారా తమ ఐక్యతను మరోసారి నిరూపించారు.

## బనకచర్ల బాగోతం... రేడియో బయటపెట్టింది

- మొదటి పేజీ తరువాయి

అడ్డంగా దొరికి పోయారని చెప్పారు. ఈ బాగోతాన్ని కవర్ చేసుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడింది తప్పు అని రేవంత్ రెడ్డి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. డ్రగ్స్, గంజాయి అంటూ మోకాలుకు, బోడి గుండుకు లింకులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు.

జై తెలంగాణ అనవేందుకయ్య అని మేము అడిగితే... తమ పార్టీ పైన ఏదో అంటున్నారన్నారు. రాహుల్ గాంధీ, మీ ఖర్గే కూడా జై తెలంగాణ అన్నారని గుర్తు చేశారు

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

- మొదటి పేజీ తరువాయి

కంపెనీ 2008లో గురుగ్రా మ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి.దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి.

## వల్లభనేని వంశీకి భారీ షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

- మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్ ను జస్టిస్ సతీశ్ శర్మ, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అక్రమ మైనింగ్ కేసులో ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా వంశీకి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని, మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తాము కేసు మెరిట్స్ తో పాటు, పీటీ వారెంట్స్ లోకి వెళ్లడం లేదని తెలిపింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. దీంతో, ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది.

## బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

- మొదటి పేజీ తరువాయి

రావాల్సిం దేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని... కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంగా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## యోగి ఆదిత్యనాథ్ హయాంలో 15 వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది నేరస్థుల హతం

- మొదటి పేజీ తరువాయి

బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ఎన్‌కౌంటర్లు జరిగాయని, కీలక ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని డీజీపీ రాజీవ్ కృష్ణ వెల్లడించారు. దాదాపు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేశామని, పోలీసులపై దాడికి ప్రయత్నించిన ఘటనల్లో 9 వేల మందికి కాలికి గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. పరారీలో ఉన్నవారు, తరుచూ నేరాలకు పాల్పడే వారి కోసం చేపట్టిన ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని ఆయన స్పష్టం చేశారు.గడిచిన ఎనిమిదేళ్లలో 14,973 ఆపరేషన్లు చేపట్టి 30,694 మంది నేరస్థులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో పోలీసులపై దాడులకు పాల్పడిన 9,467 మందికి కాలికి గాయాలయ్యాయని తెలిపారు. మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగాయని డీజీపీ తెలిపారు. ఆ తర్వాత ఆగ్రా, బరేలీ, వారణాసిలలో నేరస్థులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నేర నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన అన్నారు.

# ఐఓసీఎల్ గ్యాస్ స్టోరేజ్ కేంద్రానికి తిరుమలలో భూమిపూజ





**తిరుమల పెన్ పవర్ జులై 17 :** టీటీడీ భవిష్యత్ అవసరాల నిమిత్తం తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో 45 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్ స్టోరేజ్ కేంద్ర నిర్మాణానికి గురువారం టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా ఐఓసీఎల్ సంస్థ ఎల్పీజీని టీటీడీకి నిరంతరాయంగా సరఫరా చేస్తోందని, ఇకపై 30 సంవత్సరాల పాటు ఎల్పీజీ సరఫరాకు టీటీడీ–ఐఓసీఎల్ ఒప్పందం కుదిరిందని తెలిపారు. రూ.8.13 కోట్ల వ్యయంతో 1.86 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను టీటీడీ–ఐఓసీఎల్ సంయుక్తంగా ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ గ్యాస్‌ను లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల టీటీడీకి సంవత్సరానికి రూ.1.5 కోట్ల ఆదా జరుగుతుందని పేర్కొన్నారు. ఐఓసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తిరుమల డంపింగ్ యార్డు వద్ద రూ.12.05 కోట్ల వ్యయంతో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతి రోజు వచ్చే 55 టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఓసీఎల్ ప్లాంటుకు తరలించి రోజుకు 1000 కేజీల బయో గ్యాస్‌ను ఉత్పత్తి చేయనున్నామని తెలియజేశారు. ఈ ప్లాంట్‌లో 45 మెట్రిక్ టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1500 కిలోల వేపరైజర్, అగ్నిమాపక యంత్రాంగం, స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్ సెట్, రిమోట్ ఆపరేటింగ్ వాల్వులు, గ్యాస్ లీకేజ్ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సీసీటీవీ, జీఎంఎస్, టీఎఫ్ఎంఎస్, ఐఎల్ఎస్‌డీ వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ఈఈలు సుబ్రహ్మణ్యం సుధాకర్, డీఈ చంద్రశేఖర్, ఇతర టీటీడీ, ఐఓసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప అన్నమయ్య జిల్లా






## మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి

# హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం



- జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన



**నందికొట్కూరు, పెన్ పవర్ జూలై 17 :** రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్–1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్య మంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని :** సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. 'నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి , పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశు వులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుం దని.. ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం' అని సీఎం అన్నారు.

**సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్ :** ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. 'ఆనాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్ :** హంద్రీనీవా ఫేజ్–2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. '3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. గుడ్ జాబ్స్ అండ్ కంగ్రాట్స్ చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం' అని వివరించారు.



**త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పూర్తి చేస్తాం :** త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పనుల పూర్తి చేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరు నుంచి అనంత పురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. 8 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్, కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**6 లక్షల ఎకరాలకు సాగు, 33లక్షల మందికి తాగునీరు :** హంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీల చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీల నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. 'ఫేజ్ 1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరు అందు తుంది. ఫేజ్ 2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు.. మొత్తం 4,04,500 ఎకరాలకు తరువాయి 5లో..





## కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**కర్నూలు, పెన్ పవర్, జూలై 17 :** కర్నూలు ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలను విడుదల కార్యక్రమానికి వెళ్లేందుకు జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రి మ.12.37 నిమిషాలకు కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్ఎల్‌సి బిటి నాయుడు, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయనాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎంఎల్ఏ శ్యామ్ బాబు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ& డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ&డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పిఎసిఎస్ చైర్మన్ రమణ, ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంఎల్ సి ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, వీరభద్ర గౌడ్, తదితరులు ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ నుండి నంద్యాల జిల్లా మల్యాలకు బయలుదేరి వెళ్ళారు.

# ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





**చిత్తూరు, పెన్ పవర్, జూలై 17 :** రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎంఎస్ఎస్ఈ పార్కులు, స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాదరి ,అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు భూము లను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు, గ్రామాలూ పరిశుభ్రం ఉండేలా చూడాలని, నిత్యా జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నగిరి, కుప్పం, జీడీ నెల్లూరు, నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఇ ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసిప్రతిపాదనలు రూపొందించా మని, వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 65,451 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు వెల్లడించారు. వీటిలో కుటుంబాలను దత్తత తీసుకున్నారని, ఇంకా కుటుంబాలు దత్తత కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఆగస్టు నెల మొదటి వారం లోపు 1,93,424 కుటుంబాల దత్తత లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు ముమ్మరం చేసామని అన్నారు. నియోజకవర్గాల వారీగా వివరాలను వెల్లడిస్తూ చిత్తూరు–7,953, గంగాధర నెల్లూరు (ఎస్ సి)–11,573, కుప్పం–10,407, నగరి– 5135, పలమనేరు–10,106, పుంగనూరు –9,541, పూతలపట్టు–10,736 మొత్తం : 65,451 కుటుంబాలు ఉన్నట్లు వివరించారు. పీ4 కేవలం దాతృత్వ కార్యక్రమం కాదని, గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి, స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జులై 17 :** రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని విధాలా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం సాయంత్రం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వతేదీన శనివారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను తిరుపతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్‌లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సెంటర్‌ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## దేశంలోనే అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్





**తిరుపతి, పెన్ పవర్ జూలై 17 :** దేశంలోనే అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు తెలిపారు. స్విమ్స్ అభివృద్ధికి ఏడాదికి రూ.140 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఐఓసిఎల్ సహకారంతో రూ.22.01 కోట్ల విలువైన వైద్య యంత్రాలను టీటీడీ చైర్మన్ బి.ఆర్. అంబేద్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించడానికి అధునాతన పరికరాలను అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం

**తిరుపతి పెన్ పవర్ జూలై 17 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 19 నుండి 28వ తేదీ వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం శ్రీ ఆండాళ్అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. జూలై 28న శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్ లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాడ వీధి లోని శ్రీ విఖనసాచార్యుల ఆలయం, శ్రీ చిన్నజీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

## డంపింగ్ యార్డులో బయోమైనింగ్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**రూ.12.217కోట్లతో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపుకు శ్రీకారం**

**7డివిజన్లలో డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న దగ్గుపాటి**



**అనంతపురం పెన్ పవర్ జూలై 17 :** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు.

## సీఎం సహాయనిధి.. పేదల పెన్నిధి



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 17 :** మార్కాపురం పట్టణం, రూరల్ పరిధిలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి అందజేశారు. గురువారం మొత్తం 19 మంది లబ్ధిదారులకు 11 లక్షల 62 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసంత లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రచంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన వసంత లక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు.

# మన అజాగ్రత్త వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే, జీవితాంతం మనలని మనం క్షమించుకోగలమా?











**కడప పెన్ పవర్ జూలై 17 :**

బొమ్మజి ఒక బాధాకరమైన యధార్థ సంఘటన!!

నేను ఒకసారి షాపింగ్ చేస్తున్నాను. షాప్ లోని క్యాషియర్ 5-6 ఏళ్ల అబ్బాయితో మాట్లాడటం చూశాను. క్యాషియర్, "క్షమించు నాయనా, కానీ ఈ బొమ్మను కొనడానికి నీ వద్ద తగినంత డబ్బు లేదు." అన్నాడు. అప్పుడు ఆ చిన్న పిల్లవాడు నా వైపు తిరిగి, "అంకుల్, నా దగ్గర ఉన్న డబ్బు సరిపోదని మీరు కూడా అనుకుంటున్నారా?" అని అడిగాడు. నేను అతని డబ్బును లెక్కించి, "అవును బాబు, అది నిజం, ఈ బొమ్మను కొనడానికి కావలసిన మొత్తం నీ వద్ద లేదు", అన్నాను. ఆ చిన్న పిల్లవాడు ఇంకా తన చేతిలో ఆ బొమ్మని పట్టుకుని నిలబడి ఉన్నాడు. నన్ను నేను ఆపుకోలేక, దగ్గరకు వెళ్లి, "ఈ బొమ్మను ఎవరికి ఇవ్వాలనుకుంటున్నావు?" అనడిగాను. దానికి ఆ పిల్లవాడు ఇలా బదులిచ్చాడు, "ఈ బొమ్మ మా చెల్లికి చాలా ఇష్టం, ఆమె పుట్టినరోజుకు బహుమతిగా ఇవ్వాలనుకుంటున్నాను. మొదట దీన్ని మా అమ్మకు ఇవ్వాలి, తరువాత అమ్మ వెళ్లి మా చెల్లెలికి ఇస్తుంది", అని అంటూండగా అతని కళ్లు చెమర్చాయి. "మా చెల్లి దేవుడి వద్దకు వెళ్ళింది... మా అమ్మ కూడా త్వరలో దేవుడిని కలవబోతుందని నాన్న చెప్పారు. అందుకే ఈ బొమ్మను తనతో పాటు అమ్మ తీసుకువెళ్ళి మా చెల్లికి ఇవ్వవచ్చు కదా అని అనుకున్నాను...",అన్నాడు.

నా గుండె ఒక్క క్షణం ఆగినట్టనిపించింది.

ఆ పిల్లవాడు ఈ విషయాలన్నీ ఒక్క ఊపిరితో చెప్పి, నా వైపు చూసి, "అమ్మని ఇప్పుడు వెళ్ళొద్దని చెప్పమని నాన్నకి చెప్పాను. నేను షాప్ నుండి వచ్చేదాకా ఆగమన్నాను", అన్నాడు.

అప్పుడు ఒక అందమైన ఫోటో చూపించాడు, అందులో అతను ముద్దుగా, హాయిగా నవ్వుతున్నాడు. అప్పుడు మళ్ళీ నాతో ఇలా అన్నాడు, "మమ్మీని తనతో ఈ ఫోటో తీసుకెళ్లామని అంటున్నాను, ఎందుకంటే మా చెల్లి నన్ను మరచిపోకూడదు కదా." దీని తరువాత, మళ్ళీ విచారకరమైన కళ్ళతో, నిశ్శబ్దంగా ఆ బొమ్మ వైపు చూశాడు. నా చేతులు గబగబా నా పర్సు మీదకు వెళ్లాయి. నేను ఆ బాబు తో, "సరే, మరోసారి లెక్కించి, బొమ్మకు సరిపడా డబ్బు ఉందో లేదో చూద్దాం." అన్నాను. "సరే, కానీ నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇదే", అన్నాడు.

అతను చూడకుండా కొంత డబ్బు నేను కలిపి, మొత్తాన్ని లెక్కపెట్టాం. ఇప్పుడు ఈ డబ్బు బొమ్మకి సరిపోయింది. నిజానికి, ఇంక కొంత డబ్బు కూడా మిగిలింది. ఆ చిన్న పిల్లవాడు ఇలా అన్నాడు, " భగవంతుడా! నాకు ఇంత డబ్బు ఇచ్చినందుకు నీకు కోటి కోటి ధన్యవాదాలు!"

అప్పుడు అతను నా వైపు చూసి ఇలా చెప్పాడు," అమ్మ మా చెల్లికి ఇవ్వడం కోసం ఈ బొమ్మను కొనడానికి డబ్బు ఇవ్వమని, నిన్న రాత్రి నిద్రపోయే ముందు నేను దేవుడిని ప్రార్థించాను, దేవుడు నా ప్రార్థన విన్నాడు, దానితో పాటు, అమ్మ కోసం తెల్ల గులాబీ కొనాలి అనుకున్నాను, దానికోసం నాకు ఇంకొంచెం డబ్బు కూడా కావాలి. కానీ అంత డబ్బు దేవుడిని అడిగే ధైర్యం చేయలేకపోయాను, కానీ ఆయన నాకు చాలా డబ్బు ఇచ్చాడు, ఇప్పుడు నేను బొమ్మతో పాటు తెల్ల గులాబీని కూడా కొనగలను! మా అమ్మకు తెల్ల గులాబీలు అంటే చాలా ఇష్టం."

అక్కడనుండి ఇద్దరం వెళ్లిపోయాం.

కానీ ఆ చిన్న కుర్రాడిని నా మనసులోంచి తీసేయలేకపోయాను.

రెండు రోజుల క్రితం స్థానిక వార్తాపత్రికలో ప్రచురితమైన ఒక సంఘటన నాకు గుర్తుకు వచ్చింది, అది తాగిన ఒక ట్రక్కు డ్రైవర్ గురించి వ్రాసిన వార్త. 'త్రాగిన మత్తులో మొబైల్ ఫోన్ మాట్లాడుతూ, ట్రక్ డ్రైవర్ ఒక మహిళ కారును ఢీకొట్టాడుబీ ఆమె 3 ఏళ్ల కుమార్తె అక్కడికక్కడే మృతి చెందింది, ఆవిడ కోమాలోకి వెళ్లింది.'

'ఇప్పుడు కుటుంబం తీసుకోవలసిన ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే, ఆ స్త్రీ ప్రాణాలను రక్షించడానికి యంత్ర సహాయం మీద ఉంచాలా వద్దా. ఎందుకంటే ఆమె కోమా నుంచి బయటకు వచ్చి కోలుకునే స్థితిలో లేదు.' ఆ కుటుంబం ఈ చిన్న పిల్లవాడిదేనా? ఈ ఆలోచన రాగానే లోపల నుండి వణికిపోయాను, నా ఒళ్ళంతా ఒక గగుర్పాటు కలిగింది. ఆ చిన్న పిల్లవాడిని కలిసిన రెండు రోజుల తర్వాత, ఆ స్త్రీని రక్షించలేక పోయారని వార్తాపత్రికలో చదివాను. నన్ను నేను నిగ్రహించుకోలేక వార్తాపత్రికలో ఇచ్చిన చిరునామాకు చేరుకున్నాను, అక్కడ మహిళకు చివరి నివాళులు అర్పించారు. ఆ స్త్రీ నిర్మలమైన తెల్లని దుస్తులు ధరించి ఉంది - చేతిలో తెల్లని గులాబీ, ఆ పిల్లవాడి ఫోటో, ఆమె పైన అదే బొమ్మ అమర్చిపెట్టారు. నా హృదయాన్ని ఎవరో పిండినట్లయింది, కళ్లనీళ్లతో అక్కడి నుండి తిరిగి వచ్చాను. ఆ చిన్న పిల్లాడికి తన తల్లిపై, చెల్లిపై ఉన్న ప్రేమ మాటల్లో వర్ణించడం కష్టం. అటువంటి పరిస్థితిలో, ఒక త్రాగుబోతు డ్రైవర్, తన నిర్లక్ష్యంలో, ఆ బాలుడి నుండి, ఆ ఒక్క క్షణంలో, అంతా లాగేసుకున్నాడు. క్షణం-క్షణం, ప్రతి అడుగులో, నాలోపల చూసుకోవడానికి, నా లోపాలను తెలుసుకునేందుకు, వాటినుండి నన్ను నేను మెరుగుపరచుకోవడానికి ధైర్యంగా ఉండాలి.

దాజీజి

హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం

అనువాదబృందం ఆంధ్రప్రదేశ్

## లీడర్‌షిప్ శిక్షణా శిబిరం విజయవంతం




**చిత్తూరు, పెన్ పవర్ జూలై 17 :** ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన లీడర్‌షిప్ శిక్షణా కార్యక్రమం ఈ రోజు అరుణాచల జూనియర్ కాలేజీ, చిత్తూరులో ఘనంగా ముగిసింది. పాఠశాల నిర్వహణలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ ముగింపు కార్యక్రమానికి సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయుల లోపలి నాయకత్వాన్ని వెలికితీసేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు అయిన రాజేంద్ర, గణపతి, గిరిజ గారు ఎ యమ్ వో సుభాషిణి హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయుల చురుకైన భాగస్వామ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో పాఠశాల నాయకత్వం, బృందం నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, తరగతి నిర్వహణ, సమగ్ర విద్య వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఉపాధ్యాయులు శిక్షణ పద్ధతులకు మంచి స్పందన ఇచ్చారు. చివరగా, పాల్గొన్న 262 మంది ఉపాధ్యాయులకు అటెండెన్సు సర్టిఫికేట్ అందజేయ బడినవి. కార్యటక్రమం అరుణాచల జూనియర్ కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిసింది.



## పోగొట్టుకున్న బ్యాగ్‌ను అందజేసిన పోలీసులు




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 17 :** మార్కాపురం మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ షేక్ కరిముల్లాకు ఈనెల 16వ తేదీ రాత్రి కంభం రోడ్డులోని ఓ హోటల్ లో బ్యాగ్ దొరికింది.ఆయన దానిని మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పట్టణ ఎస్ఐ సైదుబాబు బ్యాగ్ ఎవరిది అని విచారణ చేశారు. మార్కాపురం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వెనుక వైపు నివాసం నివాసం ఉంటున్న మాజీ ఆర్మీ ఉద్యోగి షేక్ మహమ్మద్ రఫీ దా గుర్తించి సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కౌన్సిలర్ కరీముల్లా కు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

# మార్గదర్శిలను వెంటనే రిజిస్టర్ చేయాలి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, పెన్ పవర్ జూలై 17 :** పి 4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శి లను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో ఎంపిడిఓలతో, మున్సిపల్ కమిషనర్లతో పి-4, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, సీజనల్ వ్యాధులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీనస్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా 3వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదంతో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రతి గ్రామంలో, వార్డులలో, మండల స్థాయిలో 3వ శనివారం కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు.

మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు. ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ బాటిల్ ల వాడకంను తగ్గించినట్లయితే ప్లాస్టిక్ వినియోగంను అదుపు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం %జూ%4 విధానం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి %జూ%4 విధానం పై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామ సభలు, ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 65 వేల కుటుంబాలను పి-4 కింద గుర్తించడం జరిగిందని, నెల 17, 18 తేదీల్లో సిబ్బందికిశిక్షణఇవ్వనున్నారు. జూలై 21వ తేదీ నుంచి ఆగస్టు వరకు రీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ సారి నిజంగా అర్హత కలిగిన పేద కుటుంబాల్నే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుబంగారు కుటుంబాలకు సంబంధించి జూలై 21 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అసలైన అర్హులను గుర్తించాలని తెలిపారు. ఈ సర్వే ద్వారా అర్హులైన కుటుంబాలను జాబితాలో చేర్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సర్వేలో ఇంటి నిర్మాణం, త్రాగునీటి అవసరం వంటి మౌలిక వసతులు అవసరమైన వారిని గుర్తించాలని తెలిపారు. రీవెరిఫికేషన్ పూర్తయ్యాక, తుది జాబితాఆధారంగామార్గదర్శుల్ని సంప్రదించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవు తోంది. జిల్లాకు చెందిన బడా పారిశ్రామిక వేత్తలు, ఎన్ ఆర్ ఐ లను సంప్రదించి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరనున్నారు. గుర్తించిన బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న మార్గదర్శులు ఆయా కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల్ని సమకూర్చనున్నారు.

జెడ్పి సిఈఓ, డ్వామా పీడీ, సిపిఓ, జిఎం డిఐసి, డిఆర్డిఏ పిడి తదితర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో మండలాలలోని ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించేందుకు సూచనలు చేయాలని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అర్హులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్స్ లో మరికొన్ని కుటుంబాలను ఈ కార్యక్రమం కింద నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి :**

జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీ లు లేకుండా చూడాలని, నీటి కాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం



**(3వ పేజీ తరువాయి)** సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి...ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది' అని సీఎం చెప్పారు.

**ఒక్క ఛాన్స్ ఇస్తే బాదుడు, నరుకుడే :** ఒక నేత ఒక్క ఛాన్స్ అన్నందుకు ప్రజలు అందరూ ఏమారారని, ఒక్కఛాన్స్ ఇస్తే బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడు అన్నాడని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 'రాజకీయాల్లో కొన్ని విలువలు ఉంటాయి. నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. నేను ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒక ప్రాజెక్టు కట్టాలి, ఇండస్ట్రీ తేవాలి. రోడ్డు వేయాలి , యువతకు ఉద్యోగాలు కల్పించాలి, జీవన ప్రమాణాలు పెంచాలని ఆలోచించాను. 2014-19 మధ్య సీమ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. కొందరు సీమ గురించి మాట్లాడతారు. కుల, మతాలను రెచ్చగొడతారు. గత ఐదేళ్లలో కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని సీఎం సూచించారు.

**ప్రాజెక్టులు నింపడమంటే సినిమా సెట్టింగ్ కాదు :** '2018లో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లేందుకు టెండర్లు పిలిచానని, ఇంతలో ప్రభుత్వం మారి టెండర్లు క్యాన్సిల్ రద్దు చేసింది సీఎం గుర్తు చేశారు. '3,800 క్యూసెక్కులు కాదు ఏకంగా 10 వేల క్యూసెక్కులు నీరు తీసుకెళ్తామని గొప్పలు చెప్పారు. చివరకు రూ.10 పైసలు కూడా ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదు. కుప్పంలో పెద్ద డ్రామా చేశారు. కాల్వల్లో చుక్క నీరు లేదు. సినిమా సెట్టింగ్ వేశారు. షూటింగ్ మొదలెట్టారు. నీరు వచ్చినట్టు ట్రాక్టర్లు తెచ్చారు. వాళ్లు వెళ్లిపోగానే నీరు ఆగిపోయింది. ఈ డ్రామాలు మనకు అవసరం లేదు' అని సీఎం అన్నారు.

**ఈ ఏడాది కుప్పానికి - వచ్చే ఏడాది తిరుపతికి నీరు :** రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన ఘతన తెలుగుదేశంపార్టీది అయితే...వాటిని చెడగొట్టిన పాపం వైసీపీదేనని సీఎం విమర్శించారు. 'హంద్రీనీవా,పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, గండికోట సహా అన్ని ప్రాజెక్టులను మనమే ముందుకు తీసుకెళ్తాం. నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. ఈ ఏడాది మనకు సకాలంలో వానలు పడలేదు. దీనివల్ల ఇబ్బందులు వచ్చాయి. కర్ణాటక, మహారాష్ట్రలో పడిన వానలతో జూలైలోనే శ్రీశైలానికి నీరు వచ్చింది. కాల్వలకు నీరు వదిలాం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు రాదు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి కృష్ణాడెల్టాకు నీరిచ్చాం. 120 టీఎంసీల నీరు సీమకు వదిలాం. సీమలో ఉండే అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ సారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరు ఉంది. రాబోయే రోజుల్లో సీమను రతనాల సీమగా మారుస్తామనే ధైర్యమొచ్చింది. శ్రీశైలం నుంచి ఒక కాల్వ ఎస్ ఆర్ బీసీ, ఇంకో కాల్వ ముచ్చు మర్రి , మరో కాల్వ మల్యాల హంద్రీనీవా వస్తుంది. ఎస్ఆర్ బీసీ నుంచి వచ్చేది నేరుగా బనకచర్ల వెళ్లి అక్కడి నుంచి తెలుగుగంగ ద్వారా సోమశిల , కందలేరుకు వెళుంది. హంద్రీనీవా ఇక్కడి నుంచి అనంతపురం కలుపుతూ కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరు కి నీరిచ్చి నేరుగా చిత్తూరు గొల్లపల్లి, శ్రీనివాస పురం వరకు వెళుతుంది. పెన్నా నదిపై పీఏబీఆర్, మిడ్ పెన్నార్, చాగల్లు బ్యారేజ్ కానీ, ఆ కింద పైడిపాలెం, సీబీఆర్, సర్వారాయ్ సాగర్ వస్తాయి. ఇంకోవైపు నేరుగా నగరి, గాలేరుపైన గండికోట, అవుకు దానిపై మైలవరం వంటి ప్రాజెక్టులు వస్తాయి. భవిష్యత్ లో ఇక్కడి నీరు 600 కిలోమీటర్లలు ప్రయాణించి తిరుపతి వెళతాయి' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**దేవుళ్లనూ అనుసంధానం..జలహారతి :** శ్రీశైలం మల్లన్న దగ్గర నుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్షాత్తు ఏడుకొండలవారి పాదాల చెంతకు వెళ్తాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల కష్టాలు తీర్చడమే కాదు.... ఇద్దరు దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇస్తున్నామని తెలిపారు. 'రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీమకు నీరు ఇస్తానంటే ...ఆనాడు నాయకులు కృష్ణాకు నీరు నిలిపేసి మాకిమ్మన్నారు. బచావత్ అవార్డు ప్రకారం సీమకు నీరిచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత నన్నూ ఇబ్బందులు పెట్టారు. నాది మంచి సంకల్పం. ప్రజలకు గురించే ఆలోచిస్తాను. ఎవరెన్ని ఇబ్బందులు కలిగించినా , శాపాలు పెట్టినా, తిట్లు, బూతులు తిట్టినా మనసుకు చేరవు. క్లైమోర్ మైన్సే ఏమీ చేయలేకపోయాయని, అంతిమంగా ప్రజలు బాగుండాలని సీఎం ఆకాంక్షించారు.

**రాష్ట్రానికే మణిహారంగా రాయలసీమ :** రాయలసీమ రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని, రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఒక పార్టీకి సీమ అంటే రాజకీయం , రక్తం. నాకు సీమ అంటే నీళు, ప్రజల భవిష్యత్తు. పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ పై లోకేష్ చేసిన ప్రకటనను అమలు చేస్తాం. హార్టీకల్చర్‌కు సాగుతో తలసరి ఆదాయంలో కోనసీమను దాటేలా రాయలసీమ మార్చుతాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఢిల్లీ పర్యటనలో కూడా ఇవే అంశాలు చర్చించాము. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లు లో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ త్వరలో మొదలు పెడతాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**తెలంగాణతో జగడం అవసరం లేదు :** నదీ జలాల విషయంలో ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నీటి వివాదాలపై చర్చలు జరిగాయని, ఈ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 'తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు. రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరించాలన్నదే నా కోరిక. గోదావరి బోర్డు హైదరాబాదులో.. కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నాము. శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులు చేస్తాం. అవసరమైతే గోదావరి నీళు వాడుకోమని తెలంగాణకు చెప్పాను. నదుల అనుసంధానానికి సహకరించమని కోరాను. సముద్రంలోకి పోయే నీరు రెండు రాష్ట్రాలు వాడుకుంటే సీమ, తెలంగాణలో మెట్ట ప్రాంతాలు బాగుంటాయి. సమైక్యాంధ్రలో తొమ్మిదిన్నరేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు విపక్షనేతగా ఉన్నాను. విభజన తర్వాత నవ్యాంధ్ర సీఎం అయ్యాను. నేను ప్రజల కోసం పనిచేస్తున్నాను. చిన్న చిన్న ఇబ్బందులకు భయపడిపారిపోను. మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతానని సీఎం తెలిపారు.

**సుపరిపాలనలో తొలి అడుగు వేశాం :** 2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం ఇచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారు. చెప్పినట్టే సంక్షేమం అందిస్తున్నాం. ఒకటో తేదీన పేదలకు ఠంచనుగా పింఛను అందిస్తున్నాం. అమ్మఒడి అందరికీ ఇస్తామని మోసం చేశారు. మేము ఎందరుంటే అందరికీ తల్లికి వందనం అని చెప్పాం. చెప్పినట్టే ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం. ఎన్డీఏ రాగానే 207 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు కడుపునిండా తిండిపెడుతున్నాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో క్యాంటీన్లు పెడతాం. ఆగస్టు 20 లోగా ప్రతి స్కూల్లో టీచర్లను నియమించే బాధ్యత నాది. సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. కేంద్రం వేయగానే రైతు భరోసా కింద రైతుల అకౌంట్లో డబ్బులేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. 9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. పిల్లలు బాగా చదువుకోవాలి. నిరుద్యోగ భృతి కూడా ఇస్తాం. హార్డ్ వర్క్ కాదు .

**రాజకీయాలకు రాయలసీమను వాడుకున్నారు :** ఓట్ల రాజకీయాల కోసం కొందరు సీమను వాడుకున్నారని, కానీ టీడీపీ చిత్తశుద్ధితో సీమను అభివృద్ధి చేసిందని సీఎం అన్నారు. 'చరిత్రలో ఎవరూ ఇవ్వని విధంగా కేజీ మామిడి పంటకు ప్రభుత్వం తరపున రైతుకు రూ.4 ఇచ్చాం. కానీ గత మాజీ సీం అక్కడికి వెళ్లి వారి పార్టీ నేతకు చెందిన తోట నుంచి 5 ట్రాక్టర్లతో మామిడికాయలు తెచ్చి రోడ్లపై తొక్కించారు. ఇలాంటి వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అజాత శత్రువు వివేకాను హత్య చేసి సాక్షిలో నారాసుర రక్తచరిత్ర అని రాశాడు. వాళు చేసిన నేరాన్ని ముఖ్యమంత్రిపైన నెట్టగలిగాడంటే సామాన్యులు అతనికి లెక్కా? కర్నూలు జిల్లా ఆస్పత్రిలో సీబీఐని అడ్డుకుని ఎలా నాటకాలు ఆడారో మీరంతా చూశారు. ఇటీవల రౌడీషీటర్ ఇంటికి పరామర్శకు వెళ్లి హడావుడి చేశారు. ఇలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నందికొట్కూరు అభివృద్ధి బాధ్యత నాది :** రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరిచ్చి కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'వేదావతి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం. గోరకల్లు మరమ్మతులకు రూ. 90 కోట్లు మంజూరు చేస్తున్నాం. అలగనూరు జలాశయానికి రూ.36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తాం. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవమందలపాడు, హంద్రీనీవా సుజల స్రవంతి కెనాల్ నుంచి 19వ కిలోమీటర్ లో ఒక లిఫ్ట్ పెడితే 6 వేల ఎకరాలు సుభిక్షం అవుతుందని స్థానిక రైతులు చెప్పారు. దీని కోసం రూ. 60 కోట్లు విడుదల చేసి త్వరలో పనులు ప్రారంభిస్తాం. నియోజవర్గంలో ఒక మోడల్ స్కూల్, ఆస్పత్రిని నిర్మిస్తాం' అని సీఎం వరాలు కురిపించారు.

# శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

**తిరుపతి, పెన్ పవర్ జూలై 17 :** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు జూలై 20 నుండి 22వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. జూలై 19న సాయంత్రం అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రీకుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో భాగంగా మొదటిరోజు యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, రెండో రోజు పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ప్రతి రోజూ ఉదయం స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500 చెల్లించి పవిత్రోత్సవాల్లో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, చివరిరోజు ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు









**కర్నూలు, పెన్ పవర్ జూలై 17 :** నంద్యాల జిల్లా పర్యటన ముగించుకొని సాయంత్రం 4.45 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. తిరుగు ప్రయాణంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ తదితరులు ఘన వీడ్కోలు పలికారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కి బయలుదేరి వెళ్ళారు.

# కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం





**అమరావతి, పెన్ పవర్ జూలై17 :** స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్,స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర,ఎంఎస్ఎంఇ పార్కులు మరియు ర్యాంపు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహిస్తున్నారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఐఅండ్పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్, స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ సిఇఒ నరేశ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో రేణిగుంట విమానాశ్రయంలో ముందస్తు భద్రత ఏర్పాట్లు






**రేణిగుంట, పెన్ పవర్ జూలై 17 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 19 వ తేదీన తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయంలో (ముందస్తు భద్రత లైజన్) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ శుభం బన్సల్, సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల జూలై 19 న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్ననున్నారని, అనంతరము ప్రజా వేదిక అనంతరం ఐఐటి ఏర్పేడు కార్యక్రమంలో పాల్గొని, తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి, ఈఎస్ఐ హాస్పిటల్ స్విమ్స్ వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని తెలిపారు. అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పర్యటించు తూకివాకం వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, కపిల్ తీర్థం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్, ఐఐటి ఏర్పేడు ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, ఎస్పి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రవి మనోహరాచారి, వెంకట్రావు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాధ, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య సంబంధిత జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాగంటిపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు















**బనగానపల్లి పెన్ పవర్ జూలై 17 :** బనగానపల్లి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. బనగానపల్లె నియోజకవర్గం యాగంటి పల్లెలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..ఈ కార్యక్రమంలో భాగంగా నేడు యాగంటి పల్లెకు విచ్చేసిన మంత్రికి ఘనస్వాగతం పలికిన ప్రజలు, స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు...రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేఫథ్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి-సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులున్నా... సూపర్ సిక్స్ లో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేసిన మంత్రి

# కర్నూలు, నంద్యాల జిల్లాలలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కర్నూలు పెన్ పవర్ జూలై 17 :** కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల (ఇంగ్లీష్ మీడియం)లో 2025-2026 సంవత్సరం గాను 6, 7, 8, 9 తరగతుల్లో ఉన్నటువంటి ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని సెలక్షన్ కమిటి తెలియజేసారు. ఈనెల 25వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్ తీసుకొని ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ లోపు కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో ఉన్న 9 పాఠశాలలో ఏఎంజెపి బిసి డబ్ల్యూ ఆర్ పాఠశాలలో అయినా దరఖాస్తు ఫారం ను పొందవచ్చును అన్నారు. పూర్తి చేసినటువంటి దరఖాస్తు ఫారంలను ఈనెల 22 మరియు 23వ తేదీ లలో ఉదయం 10 నుండి సాయంత్రం 4:30 లోపు కన్వీనర్ పాయింట్ అయిన ఎం జె పి బి సి డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ కాలేజ్ నెరవాడ పాణ్యం మండలం నంద్యాల జిల్లా నందు అందజేసి హాల్ టికెట్ తీసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం:- 9866559668, 9505171280 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

**ఖాళీల వివరాలు**

బాలికల విభాగంలో :

ఆరెకల్ : 8వ తరగతిలో బీసీ-ఏ-1, ఎస్సి-1, 9 వతరగతిలో బీసీ-ఏ-1 బీసీ-బి-1

నెరవాడ:-6 వ తరగతిలో-బీసీ-ఇ-1 , ఎస్సి-1 మరియు 7 వతరగతిలో-బీసీ-ఇ-1, 8 వతరగతిలో-బీసీ-ఇ-1

ఆళ్లగడ్డ:- :-8 వ తరగతిలో-ఆర్ఫన్-1

బాలురు విభాగంలో :

గోరంట్ల : 7 వ తరగతిలో ఎస్సి-1 మరియు 9 వతరగతిలో- బీసీ-బి-3, బీసీ-సి-1, బీసీ-ఇ-1, ఎస్సి-1, ఓసీ-1

బనగానపల్లి : 6వ తరగతిలో-బీసీ-ఏ-1 , ఎస్సి-1 మరియు 8వ తరగతిలో బీసీ-ఏ-1, బీసీ-బి-1 ఎస్సి-1

9 వ తరగతిలో-బీసీ-బి-1, బీసీ- డి-1

## పూజ్యశ్రీ చారిజీ మహారాజ్ బండారా... బస్ సౌకర్యం ...

### దేవగుడి సురేంద్ర నాథ్ రెడ్డి







**మైదుకూరు పెన్ పవర్ జూలై 17 :** ప్రియతమ గురుదేవులు పూజ్యశ్రీ చారీజీ మహారాజ్ గారి 98 వ జన్మదిన సందర్భంగా కన్హా శాంతి వనంలో 24/07/2025 వ తేదీ గురువారం న జరుగు ఒక రోజు బండారాకు మైదుకూరు, ప్రొద్దుటూరు నుండి బస్సులు ఏర్పాటు చేయడం జరిగినది. 22 జులై రాత్రి 8.00 గంటలకు బస్సులు బయలుదేరును. తిరుగుప్రయాణం 25 రాత్రికి ఉండును. బస్సు టికెట్ సీటింగ్ -1600 రూపాయలు, స్లీపర్-2100 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. రాదలచిన వారు టికెట్ బుక్ చేసుకోగలరు.

**ఇట్లు**
**దేవగుడి సురేంద్రనాథ రెడ్డి**
**సెంటర్ కో-ఆర్డినేటర్, మైదుకూరు**
**సెల్ : 9849494215**

## ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ ...

**కడప, పెన్ పవర్ జూలై 17 :** జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు.. కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2024-25 విద్యా సంవత్సరం లో ఏప్రిల్ 30 వ తేదీ (30.04.2024) వరకు సర్వీసులో ఉన్న, అర్హులైన వై.యస్.ఆర్ కడపజిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి వారి రెన్యువల్స్ కొరకు ఈ నెల 19 వ తేదీ లోపు వారు పనిచేస్తున్న, సంబంధిత కళాశాలల్లోని ప్రిన్సిపాళ్ళకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికేట్లు, ఎస్ఎస్‌సి ధ్రువీకరణ పత్రము జత చేయవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ఏడాదిలో ఐదేండ్ల అబివృద్ధి



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 17 :** రాష్ట్ర అభివృద్ధి- ప్రజా సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" "కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే "ముత్తుముల అశోక్ రెడ్డి" రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లె, కాల్వపల్లె గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఖాతాల్లో నగదును జమ చేశారని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతీ నెల ఒకటవ తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6వి వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ 15వేల రూపాయలు ఇస్తున్నమ్మన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని, యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు . ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షేమం కొరకు కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి "అన్నదాత సుఖీభవ" పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. "అన్న క్యాంటీన్లను" పునరుద్ధరించి కేవలం రూ. 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు . ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని పేర్కొన్నారు . గత వైసిపి పాలకులు, పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని ప్రకటించటం విడ్డూరమన్నారు. త్వరలోనే ఆ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు.గత వైకాపా ప్రభుత్వ నేతలు రాష్ట్రాన్నీ కొల్లగొట్టారని, ఇసుక, మట్టి, మద్యం అవినీతికి ఏదీ అనర్హం కానట్లు సర్వం దోచుకున్నారని నాటి అవినీతిని త్రవ్వే కొద్ది బయటపడుతుందని పేర్కొన్నారు . చివరకు కలియుగ దైవం వేంకటేశ్వరుని కూడా వదలక లడ్డులో కల్తీకి పాల్పడ్డారని పేర్కొన్నారు . ఇంత అవినీతికి పాల్పడిన వైకాపా నాయకులు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వస్తారట. తల్లికి వందనం వేయలేదని చెపుతారా , అనేక పెట్టుబడి పెట్టె కంపెనీలు రాలేదని చెపుతారా, గ్యాస్ సిలెండర్లు ఇవ్వలేదని చెపుతారా, అమరావతి పనులు , పోలవరం పనులు పరుగులు పెట్టలేదని చెపుతారా? ఏమని చెపుతారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, స్థానిక నాయకులు కరిపిరెడ్డి శివారెడ్డి, రమణ, సుబ్బారాయుడు, రామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ముత్తుముల రాజశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఐఐటీ తిరుపతిలో కామన్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను

# వర్చువల్ రూపంలో ప్రారంభించిన కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్





**తిరుపతి, పెన్ పవర్ జులై 17 :** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి (ఐఐటీ తిరుపతి) క్యాంపస్లో ఏర్పాటు చేసిన కామన్ ఇంక్యుబేషన్ సెంటరు గౌరవనీయులైన కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రివర్యులు శ్రీ చిరాగ్ పాస్వాన్ వర్చువల్ పద్ధతిలో నేడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,కేంద్ర ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి దేవళ్ దేవాల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఫుడ్ ప్రానిసింగ్ శాఖ కార్యదర్శి శ్రీ చిరంజీవ చౌదరి, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సెంటర్ చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని యువత, గ్రామీణ పారిశ్రామికులకు ప్రోత్సాహకంగా నిలవనుంది. ముఖ్యంగా టమాట, మామిడి వంటి పంటల ప్రాసెసింగ్ మరియు వ్యాల్యూ యాడిషన్ పై దృష్టి సారించి, ఆహార ప్రాసెసింగ్ రంగంలో స్టార్టప్స్ కు మద్దతు ఇవ్వడం లక్ష్యం. కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి మాట్లాడుతూ.. ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ వృద్ధి, పారిశ్రామికతను ప్రోత్సహించడం లో కేంద్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది అని, ఐఐటీ తిరుపతి, మోఫ్పి సహకారంతో ఏర్పాటుచేసిన CIC ఒక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు.

ఇది 'ఆత్మనిర్భర్ భారత్' మరియు 'రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, ఐఐటి తిరుపతి డైరెక్టర్ మరియు రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి అందించిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ, పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇస్తున్నాము." అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈరోజు ఐఐటి తిరుపతి కామన్ ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై, దీనిని ప్రారంభించి నందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కేంద్రం నుండి నిర్మాణానికి మొత్తం రూ. 3.85 కోట్ల వ్యయం వచ్చినదని, ఇందులో రూ. 1.25 కోట్లు ఐఐటి తిరుపతి నుండి భాగస్వామ్యంగా అందించబడినదనీ, ఈ సౌకర్యం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయం, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని అన్నారు.

ఇది రైతులకు, వ్యవసాయ రంగంలో ఉన్న యువకులకు మద్దతుగా నిలిచే సామర్థ్యం కలిగి ఉందన్నారు. గత 15 సంవత్సరాలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యాన రంగంలో గణనీయమైన పురోగతి సాధించిందని, హార్టికల్చర్ రాష్ట్ర జిడిపిలో సుమారు 9.5% వంతుగా తోడ్పడుతోంది అని అన్నారు. తిరుపతి జిల్లా హార్టికల్చర్ ద్వారా 9.25% జి.డి.పి లభిస్తోందని తెలిపారు. ఒకప్పుడు కరువు సీమ ప్రాంతంగా గుర్తించబడిన రాయలసీమ, ఇప్పుడు ఉద్యాన రంగం ద్వారా ఆశ్చర్యకరమైన మార్పు వచ్చిందని తెలిపారు. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ వంటి మైక్రో ఇరిగేషన్ పద్ధతులతో పాటు, మన గౌరవనీయ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు, NREGS సహకారంతో 5-6 లక్షల ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేయబడినవనీ వీటి ద్వారా గ్రౌండ్‌వాటర్ లెవెల్ పెరిగి, హార్టికల్చర్ కు ఎంతో తోడ్పాటు కలిగింది అని అన్నారు. 15-20 సంవత్సరాల క్రితం ఇది 'డ్రాట్ ప్రోన్' (పొడి ప్రాంతం)గా పరిగణించబడగా, ఇప్పుడు ఇది హార్టికల్చర్ వలన రాష్ట్రంలోని జి.డి.పి లో ముందుండే ప్రాంతంగా మారిందని అన్నారు. ఇది ప్రతి వ్యక్తి ఆదాయాన్ని పెంచడంలో కూడా కీలకపాత్ర పోషించిందనీ తెలిపారు. ఈ వేదికపై కొన్ని సమస్యలను కూడా మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను అని ఈ ప్రాంతంలో ముఖ్యంగా తోతపూరి మామిడి రకాన్ని అధికంగా పండిస్తున్నారనీ,ఈ ఏడాది 6 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ఉత్పత్తి జరిగిందనీ, అయితే ఉక్రెయిన్ యుద్ధం వంటి అంతర్జాతీయ పరిస్థితుల వలన ఎగుమతులు గణనీయంగా తగ్గాయి అని, అంతర్గత డిమాండ్ కూడా పడిపోవడంతో రైతులకు సమస్య ఎదురైందనీ,ధరలు క్షీణించి, ఉత్పత్తి ఉన్నా అమ్ముకోవడానికి వీలుకాలేదని, ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.4 మద్దతు ధరను ప్రకటించి, ప్రాసెసింగ్ పరిశ్రమలను రూ.8 కిలోకు కనీసంగా చెల్లించమని ఆదేశించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అయితే, పల్ప్ మామిడికి దేశం లోపల మరియు బయట మరింత డిమాండ్ కల్పించేలా ప్రభుత్వాల మద్దతు అవసరంగా ఉందని, ఉదాహరణకు మిడ్డే మీల్స్ జ్యూస్ రూపంలో వాడేలా ప్రోత్సహించాలని, అలాగే, ఎగుమతులకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించేందుకు మీ మద్దతు కావాలనీ,

హార్టికల్చర్ రంగంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్రంలో ఒక ఉత్తమ వ్యవస్థ ఏర్పడినదనీ,ఈ రంగంలో శాస్త్రవేత్తలు, పరిశ్రమలు కలిసి ముందుకు వెళ్తున్నాయని, ఈ ఐఐటీ తిరుపతి ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా ఈ జిల్లా మరియు రాష్ట్రం మొత్తం హార్టికల్చర్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో మరింత ముందుకు సాగుతాయని అన్నారు. ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ మాట్లాడుతూ.. ఈ ఇంక్యూబేషన్ సెంటర్ వలన చిత్తూరు, తిరుపతి జిల్లాల అభివృద్ధికి తోడ్పడేలా, గ్రామీణ. పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభించనుందని అన్నారు. ఇప్పటి వరకు ?3.95 కోట్ల వ్యయం జరిగిందని, ఇందులో రూ.2.75 కోట్లు మోఫ్పి ద్వారా మరియు ?1.20 కోట్లు ఐఐటీ తిరుపతి నిధుల నుండి ఖర్చు చేయబడిందనీ అన్నారు.

ఇంకా రూ.60 లక్షలు అవసరం ఉందనీ ఆంధ్రప్రదేశ్ కు సమర్థ సదుపాయాలతో కూడిన CIC సౌకర్యం అందించడానికి ప్రభుత్వ సహకారం కోరుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు మాట్లాడుతూ.. ఈ కేంద్రం మన ప్రాంత యువతి మరియు రైతులకు మార్గదర్శకంగా, ఉపాది అవకాశాలను కలిగించేదిగా మారుతుందని అన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తోటల వ్యవసాయం మరియు ఆహార ప్రాసెసింగ్ అవసరాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ స్థాయి సలహా మండలి ఏర్పాటు చేయాలని సూచించారు." ఈ కార్యక్రమం దక్షిణ ఆంధ్రప్రదేశ్లోని ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని ముందుకు నడిపించేం దుకు, యువతకు ఉపాది అవకాశాలను సృష్టించేందుకు ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ లబ్బిదారులు తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోఫ్పి అధికారులు (వర్చువల్ ద్వారా), రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, ఏపీఎంఐపి సతీష్, పిడిడిఆర్ డిఎ శోభన్ బాబు, స్వయం సహాయక మహిళా సంఘాలు, విద్యారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంపొందించాలి

### - ఇన్‌ఛార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్




**వైయస్సార్ కడప పెన్ పవర్ జులై 17 :** ప్రభుత్వ సేవలపై ప్రజాస్పందనల సంతృప్తి స్థాయిని పెంపొందించే విధంగా పురోగతి సాధించాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అన్ని శాఖల జిల్లా అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అదితిసింగ్ హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4 పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. సర్క్యులర్ ఎకానమీ క్లస్టర్స్ కార్యక్రమంలో జాప్యం లేకుండా పనులని పూర్తి చేయాలన్నారు.నియోజకవర్గాల వారిగా ఎం ఎస్ ఎం ఈ పార్కుల స్థల పరిశీలన, స్టోన్ ఫౌండేషన్ వంటి తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్వీసులు,చెత్త సేకరణ, ఆర్టీసి సర్వీసులు,రేషన్ పంపిణీ,దీపం 2.0 వంటి ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నో ప్లాస్టిక్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. వీసి అనంతరం ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో ఎంఎస్ఎం ఈ ని పార్కు స్టోన్ ఫౌండేషన్ పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా జిల్లాలో మిగిలిన వున్న గ్రామాలను కవర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,ఆర్టీసీ ఆర్ పీ. గోపాల్ రెడ్డి,జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వారంలో ఉరవకొండ, తాడిపత్రిలలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం

### - సీఎస్ కి వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జులై 17 :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనపై 5 సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో వచ్చే వారంలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఉరవకొండ, తాడిపత్రి నియోజక వర్గాల్లో ఒక్కో చోట 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారంలో వాటి ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా పూర్తి చేస్తామన్నారు. సిఐఐ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన భవనాన్ని గుర్తిస్తున్నామని తెలియజేశారు. అనంతరం మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఏపీఐఐసి మేనేజర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసి మేనేజర్ మల్లికార్జున, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**బనగానపల్లిలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న దృశ్య మలిక**










# ఢిల్లీకి తిరిగొచ్చేసిన ఇండిగో విమానం.. కారణం చెప్పిన ఎయిర్ లైన్స్!




**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు రోజులుగా ఇండిగో విమానాలు వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. బుధవారం ఢిల్లీ నుండి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానాన్ని సాంకేతిక లోపం గుర్తించిన తర్వాత ముంబైకి మళ్లించగా... తాజాగా ఢిల్లీ నుంచి ఇంఫాల్ కు బయలుదేరిన విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి ఢిల్లీకి తిరిగి వచ్చేసింది. ఈ విషయాన్ని ఎయిర్ లైన్స్ ప్రకటనలో తెలిపింది.అవును... గురువారం ఇంఫాల్ కు బయలుదేరిన ఇండిగో విమానం సాంకేతిక సమస్య కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగి రావాల్సి వచ్చింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఇంఫాల్ కు బయలుదేరిన విమానం 6ఈ 5118.. ప్రయాణం ప్రారంభంలోనే సాంకేతిక లోపం ఎదుర్కొంది. దీంతో... ముందు జాగ్రత్త చర్యగా పైలట్లు విమానాన్ని తిరిగి ఢిల్లీలో ల్యాండ్ చేశారు.ఈ సందర్భంగా ఇండిగో సంస్థ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ... 'ఢిల్లీ నుండి ఇంఫాల్ కు నడుస్తున్న 6ఈ 5118 విమానం టేకాఫ్ అయిన వెంటనే.. అందులో ఒక చిన్న సాంకేతిక లోపం గుర్తించబడింది. ముందుజాగ్రత్త చర్యగా, పైలట్లు వెనక్కి తిరిగి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేయాలని నిర్ణయించుకున్నారు' అని తెలిపారు.
ఇదే సమయంలో... 'తప్పనిసరి విధానాలకు అనుగుణంగా, విమానం అవసరమైన తనిఖీలు నిర్వహించబడింది.. ఆ తర్వాత కొద్దిసేపటికే ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించింది.. మా కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.. ఎప్పటిలాగే కస్టమర్లు, సిబ్బంది భద్రత మాకు అత్యంత ముఖ్యమైనది" అని పేర్కొన్నారు.కాగా... బుధవారం ఢిల్లీ నుండి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానాన్ని సాంకేతిక లోపం గుర్తించిన తర్వాత ముంబైకి మళ్లించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. 6ఈ 6271 విమానం గోవాలోని మనోహర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉండగా.. ముందు జాగ్రత్త చర్యగా ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు.

## జగన్ దృష్టిలో ఆ రెండు పార్టీలూ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మనసులో ఉన్నది దాచుకోరు బయటకే చెప్పేస్తారు. ఆయన చాలా కాలంగా ఒక్కటే మాట అంటున్నారు. ఏపీలో ఏకైక ప్రతిక్షం ఉందని అది వైసీపీయే అని అంటున్నారు. తాజాగా మీడియా సమావేశంలో కూడా జగన్ అదే మాట అన్నారు. ఏపీలో వైసీపీయే ప్రజలలోకి వచ్చి పోరాటాలు చేయాలని అన్నారు. జనాలు కూడా కూటమి ప్రభుత్వం చేసే తప్పులను వైసీపీకే చెప్పుకుంటున్నారని తమకు అండగా నిలవాలని కోరుతున్నారని జగన్ అంటున్నారు.
కూటమిని నిలదీసేది ఎదిరించేది ఏకైక పార్టీ వైసీపీ మాత్రమే అని జగన్ క్లెయిం చేసుకుంటున్నారు. ఆయన వరకూ ఇది బాగానే ఉన్నా ఏపీలో ప్రతిపక్షంలో వేరే పార్టీలు లేవా ఉంటే అవి జగన్ దృష్టిలో పడలేదా అన్న చర్చ సాగుతోంది. ఏపీలో ఉభయ వామపక్షాలు ఉన్నాయి. సీపీఐ సీపీఎం తమ విధానంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నారు. వారు కూడా ఎన్నో ప్రజా పోరాటాలు చేస్తూనే ఉన్నారు.
స్మార్ట్ విద్యుత్ మీటర్లను బిగించవద్దని కోరినా ప్రజలకు పన్నుల వడ్డింపు వద్దని చెప్పినా వివిధ వర్గాలకు న్యాయం చేయాలని గొంతు ఎత్తినా వామపక్షాలు ముందు ఉంటున్నాయని అంటున్నారు. అంతే కాదు ఏపీలో కర్షక కార్మిక సమస్యలలతో పాటు ఉద్యోగ నిరుద్యోగ వర్గాల సమస్యలను సైతం వామపక్షాలు ప్రస్తావిస్తూ వస్తున్నాయి.మరి వామపక్షాలను జగన్ ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు అన్న చర్చ వస్తోంది. సీపీఐ విషయానికి వస్తే వారు జగన్ ని బాబుని కలిపి విమర్శిస్తారు అందువల్ల పోనీ విరోధ భావం ఉండొచ్చు కానీ ప్రజా సమస్యల విషయంలో ఏక రూపంగా ఉండాల్సిన అవసరం లేదా అని అంటున్నారు. సీపీఎం అయితే జగన్ విషయం పెద్దగా మాట్లాడదు, పైగా నిర్మాణాత్మకమైన పోరాటాలు చేస్తుంది. మరి ఆ పార్టీ కూడా విపక్షంలో లేదా అన్న చర్చ సాగుతోంది.
ఇంకో వైపు చూస్తే కాంగ్రెస్ విపక్షంలోనే ఉంది. తన సొంత చెల్లెలు షర్మిల సారధ్యంలో కాంగ్రెస్ కొంత వరకూ వ్యక్తిగత అజెండా తీసుకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలు విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అవసరం లేదని అంటున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి పెద్దన్నగా ఉంటూ ఎన్డీయే ప్రభుత్వాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఏపీలో విపక్షంగా ఎందుకు కాలేకపోయింది అన్నదే వైసీపీ అధినాయకత్వం చెప్పాలని అంటున్నారు.వైసీపీ విషయం తీసుకుంటే ఒంటరిగా పోటీ చేయడానికే ఆ పార్టీ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుందని అంటున్నారు పొత్తులకు చూడదని చెబుతున్నారు. అందువల్ల వైసీపీ సోలో ఫైట్ చేయవచ్చు కాక ఏపీలో ఏకైక విపక్షం తామే అని చెప్పుకోవడం ఏమిటి అని అంటున్నారు. అయితే విపక్షంలో ఏకైక పెద్ద పక్షంగా వైసీపీ చెప్పుకోవచ్చు అంతే తప్ప తామే వన్ అండ్ ఓన్లీ అంటే ఎలా కుదురుతుందని అంటున్నారు. మరి జగన్ ఆలోచనల ప్రకారం చూస్తే కాంగ్రెస్ వామపక్షాలు కూడా కూటమిలో బయట మిత్రులు అన్న భావన ఏమైనా ఉందా అన్న చర్చ అయితే సాగుతోంది.

## వరల్డ్ నంబర్-1కు 'చెక్'.. భారత యువ కిరణం అద్భుత విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** మేధో క్రీడ చెస్ లో భారత విజయ బావుటా ఎగురవేస్తోంది.. విశ్వనాథన్ ఆనంద్ తో మొదలు తాజాగా తెలుగు మూలాలున్న గుకేశ్ దొమ్మరాజు వరకు విజయ పతాకాలు ఎగురవేశారు. తాజాగా లాస్ వెగాస్ లో మరో ఘన విజయం మన రికార్డులో చేరింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో నార్వే ఆటగాడు.. ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సన్ ను ప్రజ్ఞానంద మట్టికరిపించాడు. అతడిని టోర్నీ నుంచే ఇంటికి సాగనంపాడు. ఇది మొత్తం టోర్నీకే సంచలన ప్రదర్శన కావడం గమనార్హం.లాస్ వెగాస్ లో ప్రస్తుతం ఫ్రీ స్టైల్ చెస్ టోర్నీ జరుగుతోంది. ఈ టోర్నీ ఫేవరెట్ మాగ్నస్ కార్ల్ సన్. అయితే, అతడినే ప్రజ్ఞానంద మట్టికరిపిచాండు. టీనేజ్ ఇండియన్ గ్రాండ్ మాస్టర్ రమేష్ బాబు ప్రజ్ఞానంద.. ఈ ఏడాది వరుసగా అద్భుత విజయాలు సాధిస్తున్నాడు. వీటిలో కార్లసన్ పై తాజా గెలుపు మరింత విశిష్టమైనదే అని చెప్పాలి.ప్రజ్ఞానంద తాజా మ్యాచ్ లో కార్ల్ సన్ పై పూర్తి ఆధిపత్యం చూపాడు. ప్రపంచ నంబర్ వన్ ను ఓడించి క్వార్టర్స్ చేరాడు. ప్రత్యర్థి బలమైన ఆటగాడే అయినప్పటికీ.. ఎక్కడా ప్రజ్ఞానంద వెనకడుగు వేయలేదు.కార్ల్ సన్ పై ప్రజ్ఞానంద రికార్డు ఘనమైనదే. గతంలోనూ సంచలన విజయాలు సాధించిన చరిత్ర అతడికి ఉంది. ఇటీవల పారిస్ లో జరిగిన టోర్నీలో ప్రజ్ఞానందను 9వ స్థానంతో నిరాశపరిచాడు. ఈసారి మాత్రం అసలు అవకాశం లేకుండా దూసుకెళు తున్నాడు.ప్రస్తుతం కార్ల్ సన్ ఉన్న ఫామ్ ప్రకారం చూస్తే ప్రజ్ఞానంద సాధించినది సూపర్ విజయమే అనాలి. ఎందుకంటే.. రెండు టోర్నీల్లో గెలిచి.. మరోదాంట్లో మూడో ప్లేస్ లో నిలిచాడు. చెస్ చరిత్రలోనే గొప్ప ఆటగాడిగా పేరొందిన అతడిని ప్రజ్ఞానంద గుక్కతిప్పుకోనీయలేదు. తెల్లపావులతో నాలుగో రౌండ్ లో ఆడిన ప్రజ్ఞానంద.. 39 ఎత్తుల్లో కార్ల్ సన్ ఆటకట్టించాడు.19 ఏళ్ల ప్రజ్ఞానంద..4.5 పాయింట్లతో సంయుక్తంగా టాప్ లో ఉన్నాడు. 8 మంది గ్రాండ్ మాస్టర్లతో రెండేసి గ్రూప్ లు టాప్ 4 స్థానం కోసం పోరాడుతున్నాయి.

# పాక్ కు ముచ్చెమటలు... బీఎల్ఏ దాడుల్లో 39 మంది జవాన్లు మృతి!



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) గ్యాప్ ఇవ్వడం లేదు. ఇందులో భాగంగా... గత రెండ్రోజుల్లో 39 మంది పాకిస్థాన్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. కలాత్ లో 27 మంది.. మరోచోట జరిపిన దాడుల్లో 12 మంది మృతి చెందినట్లు వెల్లడించింది.అవును... పాక్ సైన్యానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ ముచ్చెమటలు పట్టించేస్తోంది. ఇందులో భాగంగా.. కరాచీ నుంచి క్వెట్టాకు పాక్ దళాలను బస్సులో తరలిస్తుండగా.. బీఎల్ఏ కు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్ లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద ఆ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.మరో ఘటనలో క్వెట్టాలోని హజార్ గంజ్ లో ఇంప్రొవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ వెల్లడించింది. ఇదే సమయంలో... కలాత్ లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను, గుర్జోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బీఎల్ఏ ప్రకటించింది.ఈ విధంగా వేర్వేరు చోట్ల దాడి చేసి 39 మంది పాక్ సైనికులను బలోచ్ లిబరేషన్ ఆర్మీ మట్టుబెట్టింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు తెలిపింది. ఇదే సమయంలో... పాక్ దాడుల్లో ముగ్గురు బీఎల్ఏ సభ్యులు చనిపోయినట్లు వచ్చిన వార్తలను ఖండించింది.
కాగా... ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. వీటిలో తొమ్మిది ప్రత్యేక ఆపరేషన్లు, మూడు ఆత్మాహుతి దాడులు కూడా ఉన్నాయి. బీఎల్ఏ చేసిన మొత్తం దాడుల్లో 697 మందికి పైగా చనిపోయారని నివేదికలు చెబుతున్నారు. ఈ క్రమంలో.. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు బీఎల్ఏ చెబుతోంది.
ఇదే సమయంలో... పాక్ కు చెందిన 133 వాహనాలను ధ్వంసం చేయడం, ఒక రైలును హైజాక్ చేయడం, 17 సైనిక స్థావరాలను దెబ్బతీయడంతో పాటు అదనంగా 115 కి పైగా ఆయుధ రకాలను, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు బీఎల్ఏ తెలిపింది. అదేవిధంగా... 45 వ్యూహాత్మక ప్రదేశాలను స్వాధీనం చేసుకున్నట్లు నివేదించబడింది.

**'ఆపరేషన్ బూమ్'!:**
మరోవైపు పాక్ ప్రభుత్వంపై అతిపెద్ద దాడిని బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ గత వారం ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ బామ్' అనే పేరు పెట్టింది. ఇందులో భాగంగా.. బలోచిస్థాన్ ప్రావిన్స్ లోని పలు జిల్లాల్లో ప్రభుత్వ, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తోంది. దశాబ్దాల నాటి పోరాటంలో కొత్త అధ్యాయం మొదలైందని ఈసందర్భంగా ఆ సంస్థ పేర్కొంది.

# నటి రన్యారావుకు షాక్.. ఏడాది పాటు జైల్లోనే



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగారం అక్రమ రవాణా కేసులో కన్నడ నటి రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ శిక్షను విధిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ పరిణామం దక్షిణ భారత సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**దుబాయ్ నుంచి అక్రమ బంగారం తరలింపు**
2025 మార్చి మొదటి వారంలో రన్యారావు దుబాయ్ నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, వెంటనే ఆమెను అరెస్టు చేశారు.

**సోదాల్లో బయటపడ్డ మిగతా ఆధారాలు**
రన్యారావు అరెస్టు తర్వాత, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమె నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ దర్యాప్తులో రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తులు అక్రమ సంపాదనలో భాగమని అధికారులు గుర్తించారు.

**సహచర నిందితులపై కూడా శిక్ష**
ఈ కేసులో రన్యారావుతో పాటు తరుణ్ కొండారు రాజు, సాహిల్ జైన్ అనే ఇద్దరు వ్యక్తులు కీలకంగా సహకరించినట్లు విచారణలో తేలింది. వారిని కూడా అధికారులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. చివరకు ముగ్గురినీ ఏడాది జైలు శిక్షకు గురిచేస్తూ COFEPOSA బోర్డు తీర్పు ఇచ్చింది.

**బెయిల్‌కు అవకాశం లేదు**
అక్రమ రవాణాకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో నిందితులు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని బోర్డు స్పష్టం చేసింది. వారిని ఏడాది పాటు జైలులోనే ఉంచాల్సి ఉంటుంది. ఈ కేసు సంబంధించి ప్రతి మూడు నెలలకోసారి విచారణ జరగనుంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులపై ఇటువంటి కేసులు నమోదవడం, శిక్షలు పడడం భారత న్యాయవ్యవస్థ కఠినత్వాన్ని ప్రతిబింబిస్తోంది. రన్యారావు కేసు తదితర అక్రమ రవాణాలపై అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరిస్తుందని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి.

# 2025లో ఉద్యోగాలు: ప్రతిభకు కేంద్రంగా మారుతున్న టాప్ 10 నాన్-మెట్రో భారతీయ నగరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఉద్యోగావకాశాలు ఇక కేవలం మెట్రో నగరాలకే పరిమితం కావడం లేదు. ఇప్పుడు టైర్ 2, టైర్ 3 నగరాలు కూడా ఉద్యోగ అన్వేషకులకు కొత్త గమ్యస్థానాలుగా మారుతున్నాయి. ఇటీవలి లింక్డ్ ఇన్ Cities on the Rise 2025" నివేదిక ఈ మార్పును స్పష్టం చేస్తోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన కనెక్టివిటీ, కంపెనీల విస్తరణ వంటి అంశాలు ఈ నాన్-మెట్రో నగరాలను ప్రతిభకు, ఉద్యోగాలకు కేంద్రాలుగా మారుస్తున్నాయి.
2025లో ఉద్యోగావకాశాలు- ప్రతిభకు కేంద్రంగా మారుతున్న టాప్ 10 నాన్-మెట్రో నగరాల జాబితా:
**విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్‌లోని ఈ తీర నగరం ఐటీ, ఫార్మా, డేటా సెంటర్లకు కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కారణంగా విశాఖ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకుంటోంది.
రాజ్‌కోట్: గుజరాత్‌లోని రాజ్‌కోట్ ఇప్పుడు చిన్న - మధ్యతరహా పరిశ్రమలకు కేంద్రంగా మారుతోంది. గ్రీన్ అర్బన్ ప్లానింగ్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ నగరం అభివృద్ధి చెందుతోంది.
**విజయవాడ:** సాంప్రదాయకంగా సాంస్కృతిక కేంద్రంగా గుర్తింపు పొందిన విజయవాడ ఇప్పుడు మెట్రో, ఎయిర్‌పోర్ట్ విస్తరణలతో పాటు, ఐటీ కంపెనీల పెట్టుబడులతో కొత్త ఉద్యోగ కేంద్రంగా ఎదుగుతోంది.
**నాసిక్:** "వైన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా పేరున్న నాసిక్, ఐటీ, డేటా సంస్థలతో పాటు ఆటోమొబైల్ , డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.
రాయ్‌పూర్: "నయా రాయ్‌పూర్" అభియాన్ క్రింద విస్తృత మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతోంది. సెమీకండక్టర్లు, AI, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో రాయ్‌పూర్ నూతన టెక్నాలజీ హబ్‌గా మారుతోంది.
**రాంచీ:** జార?ండ్ రాజధాని రాంచీ ఇప్పుడు హోటళు ,, రిటైల్, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రవాణా విస్తరణలతో ఉద్యోగాలకు కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.
**ఆగ్రా:** తాజ్‌మహల్ నగరం ఆగ్రా ఇప్పుడు "న్యూ ఆగ్రా ప్రాజెక్టు" ద్వారా భారీ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను కలిగి ఉంది. ఇది వేలాది ఉద్యోగాలను సృష్టించనుంది.
**మదురై:** "టెంపుల్ సిటీ"గా పేరున్న మదురై ఇప్పుడు టెక్నాలజీ, వ్యవసాయ పరిశ్రమల పెట్టుబడులతో ఆధునిక మౌలిక సదుపాయాల ద్వారా ఉద్యోగ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.
**వడోదర:** గుజరాత్‌లోని వడోదర నగర మౌలిక సదుపాయాలు, ఆరోగ్య రంగం, గృహ నిర్మాణం, రవాణా రంగాల అభివృద్ధి ద్వారా ఇది వేగంగా ఎదుగుతోంది.
**జోధ్‌పూర్:** "బ్లూ సిటీ"గా పేరున్న జోధ్‌పూర్ ఇప్పుడు స్టార్టప్‌లు, కొత్త కార్పొరేట్ కార్యాలయాలు, యువతకు అనుకూల జీవనశైలి కారణంగా కొత్త ఉద్యోగ కేంద్రంగా ఎదుగుతోంది.
ఈ అభివృద్ధి చెందుతున్న నగరాలు ఉద్యోగార్థులకే కాదు, పెట్టుబడిదారులకు కూడా అత్యుత్తమ అవకాశాలను అందిస్తున్నాయి. మీ ఊరు ఈ జాబితాలో ఉందా? లేకపోతే, త్వరలో ఉండే అవకాశం ఉందా? 2025కి ముందే మారుతున్న ఈ నగర దృశ్యం భారతదేశ ఉద్యోగ భవిష్యత్తును మరింత విశ్వస్థాయిలో నిలబెడుతుంది.

# విరాట్ మనసు మార్చుకుంటాడా? మళ్లీ ఎర్ర బంతితో ఆడతాడా?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొన్ని రోజుల క్రితం టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో అత్యంత కీలకమవుతాడని భావించిన తరుణంలో కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. 36 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్ అయ్యాడంటే ఇప్పటికీ సరైన సమాధానం దొరకట్లేదు. ఇదిలా ఉండగా.. కోహ్లీ తిరిగి వస్తే బాగుండు అనే మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి కోహ్లీ వస్తాడా? తిరిగి టెస్టు క్రికెట్‌కు తనదైన పూర్వపు ఆకర్షణ తీసుకొస్తాడా? ఇంగ్లాండ్‌లో యువ భారత్ ఘోరంగా ఓడితే కెప్టెన్, సెలక్టర్లు అడిగితే అభిమానుల మద్దతుతో కోహ్లీ పునరాగమనం చేస్తాడని అనుకుంటున్నానని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ అప్పట్లో పేర్కొన్నాడు. ఇప్పుడు టీమ్ ఇండియా ఐ పరిస్థితి చూస్తుంటే.. అలాంటి పరిస్థితి వచ్చేలా లేదు. ఎందుకంటే మన కుర్రాళ్లు బాగానే ఆడుతున్నారు. అయితే ఎక్కడో సీనియర్ల మార్గదర్శకత్వం అవసరం అని అనిపిస్తోంది. కీలక సమయంలో సీనియర్లు చెప్పే మాటలు కుర్రాళ్లకు ఊతమిస్తాయి. ఇప్పటి 'టీమ్ ఇండియాలో ఆ పరిస్థితి తిరిగి రావాలంటే కోహ్లీ తిరిగి రావాలి' అనే వాదన మొన్నటి లార్డ్స్ టెస్ట్ ఓటమి తర్వాత మొదలైంది.

ఇటు ఆట, అటు మాటలో కోహ్లీ ఫ్లేవర్ టీమ్ ఇండియాకు కలసి వచ్చే అంశమే. శుభ్‌మన్ గిల్ అండ్ కో. లార్డ్స్ టెస్ట్‌లో కాస్త చూపించినా ఆ వాడి సరిపోదు అని ఆఖరి రోజు ఇంగ్లాండ్ స్లెడ్జింగ్ చూస్తే అనిపించింది. ఇక ఆఖరి రోజు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడటంలో మన బ్యాటర్లు చిత్తయ్యారు. కోహ్లీ లాంటి సీనియర్ ఉంటే ఆ రోజు ఫలితం మరోలా ఉండేదనే చర్చలూ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లోనైనా కోహ్లీ తిరిగి రావాలి. అతని పునరాగమనం టీమ్‌ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది' అని మాజీ క్రికెటర్ మదన్ లాల్ లాంటి సీనియర్ మాజీలు అంటున్నారు. ఇక కోహ్లీ, రోహిత్ లేని లోటు ఇంగ్లాండ్ టూర్‌లో కనిపిస్తోందని, కానీ అది వారి వ్యక్తిగత నిర్ణయమని బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా అన్నారు. ఇదే సమయంలో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ ప్రస్తావన కూడా వస్తోంది. 38 ఏళ్ల వయసులో జకోవిచ్ తన ఆటను కొనసాగిస్తూ గట్టి పోటీ ఇస్తుంటే.. 36 ఏళ్ల కోహ్లీ ఫిట్‌గా ఉన్నా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని ఓ డిస్కషన్ మొదలైంది. తన కంటే రెండేళ్ల పెద్దవాడైన జకోవిచ్ కోర్టులో ఆడుతుంటే కోహ్లీ గ్యాలరీ కూర్చొని చూడటం అతని ఫ్యాన్స్‌కి కూడా రుచించలేదు. వాళ్ల ధర్మాగ్రహం మీమ్స్ రూపంలో సోషల్ మీడియాలో వెల్లువలా కనిపించింది. కోహ్లీ మాటల్లోనే చెప్పాలంటే.. క్రికెట్ కంటే టెన్నిస్‌లో ఒత్తిడి ఎక్కువ. మరి అంత ఒత్తిడి ఉన్న చోట జకోవిచ్ ఆడగా.. కోహ్లీ ఎందుకు ఆడకూడదు అనే వాదనలూ వినిపించాయి.

ఇలా ఏ కోణంలో చూసినా టీమ్ ఇండియాలోకి కోహ్లీ రావాల్సిన అవసరం, అనుకూల పరిస్థితులు బాగానే కనిపిస్తున్నాయి. ఎప్పుడో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ తన ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కోసం 43 ఏళ్ల వయసులోనూ ఆడుతున్నాడు. మరి 36 ఏళ్ల కోహ్లీ టీమ్ ఇండియా కోసం టెస్టుల్లో అలా ముందుకొస్తే బాగుంటుంది. అయితే ఇక్కడ జరగాల్సిందల్లా కోహ్లీ తన మనసు మార్చుకోవడమే. ఆ పని చేస్తాడా? ప్రిన్స్ (గిల్)తో కలసి కింగ్‌లా జట్టుతో ముందుకు కదులుతాడా?

ఫైనల్‌గా ఓ మాట.. ఒలింపిక్స్ కోసం అవసరమైతే టీ20 రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటా అన్న కోహ్లీ.. దేశం కోసం టెస్టుల్లోకి వస్తానంటే కాదనేదెవరు? ఆనందించనిది ఎవరు?

# అమ్మాయిల క్రికెట్లోనూ సింగిల్ హ్యాండ్ సిక్స్...

- పురుషుల క్రికెట్లో బాగా ఫేమస్ అయిన సింగిల్ హ్యాండ్ సిక్సులు
- ముఖ్యంగా పంత్ రాకతో ఈ తరహా సిక్సులు కామన్ గా మారిన వైనం
- తాజాగా ఇంగ్లండ్ పై ఒంటి చేత్తో సిక్స్ కొట్టిన టీమిండియా అమ్మాయి దీప్తి శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** పురుషుల క్రికెట్లో సింగిల్ హ్యాండ్ తో సిక్సులు కొట్టడం అప్పుడప్పుడు చూస్తుంటాం. ముఖ్యంగా టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషబ్ పంత్ ఇలాంటి షాట్లకు పెట్టింది పేరు. అయితే అమ్మాయిల క్రికెట్లోనూ ట్రెండ్ మారింది. టీమిండియా బ్యాట్స్ ఉమన్ దీప్తి శర్మ ఇంగ్లండ్ తో వన్డే మ్యాచ్ లో ఒంటి చేత్తో సిక్స్ కొట్టి ఔరా అనిపించింది. ఇంగ్లండ్ బౌలర్ బెల్ విసిరిన బంతిని మిడ్ వికెట్ మీదుగా సింగిల్ హ్యాండ్ తో కొట్టిన సిక్స్ అందరినీ అలరించింది. కామెంటేటర్లు సైతం "ఎక్స్ ట్రార్డనరీ షాట్" అంటూ కొనియాడారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, మ్యాచ్ అనంతరం దీప్తి శర్మ మాట్లాడుతూ... నెట్స్ లో ఇలాంటి షాట్లను బాగా ప్రాక్టీస్ చేశానని, రిషబ్ పంత్ ఆట చూసిన తర్వాతే ఇలాంటి షాట్లు కొట్టాలన్న ఆలోచన వచ్చిందని వెల్లడించింది.

# టీమిండియాకు బిగ్ రిలీఫ్.. నాలుగో టెస్టుకు వచ్చేస్తున్న బుమ్రా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ లో భాగంగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగో టెస్ట్ ఆడడంపై సందేహాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్ కు ముందు పని భారం కారణంగా మూడు టెస్టులో ఆడగలను అని తెలియజేసిన బుమ్రా చివరి రెండు టెస్టుల్లో ఏ టెస్ట్ మ్యాచ్ ఆడతాడో క్లారిటీ లేదు. ఇప్పటికే ఆడిన మూడు టెస్టుల్లో బుమ్రా.. ఎడ్జ్ బాస్టన్ టెస్ట్ కు దూరమయ్యాడు. తొలి టెస్టుతో పాటు లార్డ్స్ టెస్టులో బరిలోకి దిగాడు. ఒకవేళ బుమ్రా నాలుగో టెస్టులో ఆడకపోతే టీమిండియా బౌలింగ్ బలహీనంగా మారుతుంది. అదే జరిగితే ఇప్పటికే 1-2 తో వెనకబడిన టీమిండియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో బుమ్రా గుడ్ న్యూస్ చెప్పినట్టు సమాచారం. నాలుగో టెస్టులో ఆడతానని కన్ఫర్మ్ చేసినట్టు రెవ్‌స్పోర్ట్జ్ నివేదించింది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుమ్రా రాకతో టీమిండియాకు బిగ్ రిలీఫ్ లభించింది. సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23 నుంచి జరగబోయే నాలుగో టెస్టులో గిల్ సేన తప్పకుండా విజయం సాధించాల్సిన పరిస్థితి. బుమ్రా రాక భారత జట్టులో ఆత్మ విశ్వాసాన్ని నింపనుంది. అదే సమయంలో మూడో టెస్టులో చేతి వేలికి గాయమైన రిషబ్ పంత్ బాగానే ఉన్నాడని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కన్ఫర్మ్ చేశాడు. ఈ సిరీస్‌లో బుమ్రా ఇప్పటివరకు రెండు టెస్టులు ఆడాడు. లీడ్స్‌లో 43.4 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు తీశాడు. బర్మింగ్‌హామ్‌లో రెస్ట్ తీసుకోగా.. అక్కడ సిరాజ్, ఆకాశ్ దీప్ అద్భుతంగా రాణించి ఇండియాకు విజయాన్ని అందించారు. లార్డ్స్‌లో మూడో టెస్టుకు తిరిగి వచ్చిన బుమ్రా 43 ఓవర్లు బౌలింగ్ చేసి ఏడు వికెట్లు పడగొట్టాడు. టీమ్ మేనేజ్‌మెంట్ తను ఎక్కువ స్పెల్స్ బౌలింగ్ చేయకుండా జాగ్రత్తపడుతోంది. ఓవరాల్ గా రెండు టెస్టుల్లో బుమ్రా 12 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మూడో టెస్టు ముగిసిన తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న ఇండియా మాంచెస్టర్ మ్యాచ్ కోసం గురువారం బెకెన్‌హామ్ కౌంటీ గ్రౌండ్‌లో శిక్షణ ప్రారంభించింది.



**మీనాక్షి చౌదరి సాఫ్ట్ బ్లూ టోన్స్‌లో శాంతియుత కొత్త చిత్రాన్ని పంచుకున్నారు**

# సీనియర్ హీరోయిన్ల మధ్య పోటీ అస్సలు తగ్గట్లేదుగా!





నయనతార, త్రిష ఎప్పుడూ ఎక్కడా ఒకరి గురించి ఒకరు మాట్లాడింది లేదు, ఎక్కడా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంది లేదు కానీ వీరిద్దరి మధ్య మాత్రం మొదటి నుంచి చాలా గ్యాప్ ఉంది. వీరిద్దరి కెరీర్లు మొదలై చాలా కాలమవుతుంది. కానీ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ వీరి మధ్య సయోధ్య మాత్రం కుదరడం లేదు. అప్పుడెప్పుడో 2008లో వచ్చిన కురువి సినిమాలో నయనతార చేయాల్సిన క్యారెక్టర్ ను త్రిష చేయడంతో ఈ సైలెంట్ వార్ మొదలైందని అందరూ అంటుంటారు. అప్పుడు మొదలైన ఈ సైలెంట్ వార్ ఇప్పటికీ ఆగడం లేదు. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మూకుతి అమ్మన్ సినిమాను త్రిష వదులుకున్నప్పుడు ఆ సినిమాను నయనతార చేసి దాన్ని సూపర్ హిట్ గా నిలిచేలా చేశారు. ఆ తర్వాత థగ్ లైఫ్ మూవీ ఆఫర్ ముందుగా నయనతార వద్దకు వెళ్లగా ఆమె దాన్ని రిజెక్ట్ చేశారని, ఆ తర్వాతే త్రిష లైన్ లోకి వచ్చిందని అంటారు. కానీ థగ్ లైఫ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాపైంది. అయితే ఇవన్నీ యాదృశ్చికాలే అయినా వీరు చేస్తున్న సినిమాలు, స్క్రిప్ట్ లు ఎప్పుడూ వారి చుట్టూనే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. ఇప్పటివరకు స్క్రిప్ట్‌ల విషయంలో చేతులు మారిన సినిమాలు ఇప్పుడు రెమ్యూనరేషన్ కారణంగా చేతుల మారేట్టు కనిపిస్తున్నాయి. అడివెల్లి రీమేక్ కోసం మేకర్స్ నయనతారను సంప్రదించగా ఆమె దాని కోసం రూ.15 కోట్లు అడిగారని సమాచారం. దీంతో ఇప్పుడు నిర్మాతలు త్రిషతో డిస్కషన్స్ చేస్తున్నారని అంటున్నారు. మరి ఈ ఇద్దరిలో అడివెల్లి రీమేక్ ఎవరితో ముందుకెళ్తుందో చూడాలి. ఇండస్ట్రీలో హీరోయిన్లంతా ఎంతో స్నేహంగా ఉంటూ ఉంటారు. అలాంటి ఇండస్ట్రీలో వీరిద్దరి మధ్య జరుగుతున్న విషయాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఈ ఇద్దరి మధ్య పోటీ ఉన్నప్పటికీ వాళ్లెప్పుడూ కెరీర్లో వెనక్కి తిరిగి చూసుకున్నది లేదు.



**పాయల్ రాజ్‌పుత్ షేర్ చేసే ప్రతి ఫ్రేమ్‌లో చాలా అందంగా కనిపిస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com